## వైభవంగా మల్లన్నకు బోనాలు

**అల్లాదుర్గం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరొందిన కొమురవెల్లి మల్లన్న స్వామి దేవస్థానం మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లో కొలువీదీరి ఉంది. ఆదివారం నట్టి బోనాలను పురష్కరించుకుని మల్లన్నకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.


గడి పెద్దాపూర్‌లో భక్తుల పూజలు అందుకుంటున్న మల్లన్నస్వామి

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## క్రికెట్ అకాడమిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెల్లాపూర్ పరిధిలో మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమిని ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులతో దూసుకుపోతున్న తెల్లా పూర్ పరిధిలో క్రీడలకు సంబం ధించిన అకాడమీలు ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, నాగరాజు, బాబ్జి, కొమరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


నూతన క్రికెట్ అకాడమిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


అమ్మవార్ల మంగళసూత్రాలను భక్తులకు చూపిస్తున్న అర్చకులు

## నేత్ర పర్వంగా మల్లన్న కళ్యాణం

### తరలివచ్చిన భక్తజనం కిటకిటలాడిన ఆలయం
### మల్లన్న నామస్మరణతో పరవశించిపోయిన భక్తజనం

**కొమురవెల్లి, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణాన్ని ఆదివారం తోట బావి ఆవరణలోని కళ్యాణ వేదిక వద్ద పచ్చని పందిళ్ల మధ్య వైదికుల మంత్రోచ్చారణలు, భాజా భజంత్రీలతో స్వామి వారి కళ్యాణాన్ని వెండి సింహాసనంపై నేత్ర పర్వంగా నిర్వహించారు. స్వామి వారి పట్టువస్త్రాలు తలంబ్రాలు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సమర్పించారు. స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు తండోపతండలుగా తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగాణం, కళ్యాణ వేదిక భక్తుల రద్దితో కిటకిటలాడింది. స్వామి వారి కళ్యాణోత్సవంతో మూడు నెలల పాటు సాగే స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. దేవాదాయ, ధర్మాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఈవో టంకశాల వెంకటేశం, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్ నీల శేఖర్, ఎంపిడివో పంచాయతీ కార్యదర్శి,మాజీ ప్రజాప్రతినిధులు ఎంపిడివో, తదితరులు పాల్గొన్నారు. కాగా హుస్నాబాద్ ఏసీపీ సదానందం అధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఎమ్మెల్యేని కలిసిన నూతన సర్పంచులు

**కొండాపూర్, డిసెంబరు 14, ప్రభాతవార్త :**
గ్రామ పంచాయితీ ఎన్నికల్లో నూతనంగా విజయం సాధించిన గ్రామ సర్పంచులు హరిదాస్ పూర్ నేనావత్ రామచందర్, ఉపసర్పంచ్ గౌడ్చర్ల సుందర్ రాజ్, తమలబాయ్ తాండ సర్పంచ్ వర్త్య అర్జున్, ఉప సర్పంచ్ వర్త్య మోతిలాల్, మారేపల్లి సర్పంచ్ పట్నం సంగీత అనిల్, ఉప సర్పంచ్ పట్నం శ్రీకాంత్ వారితో పాటు వార్డ్ మెంబర్స్ మొదటి వీడ్తా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించి ఆదివారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిసారు. వారిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘనంగా సన్మానించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృసి చేయాలన్నారు. రాబోయేది బిఆర్ఎస్ పాలననేనన్నారు. అధికారంలో లేక పోయిన ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ రాధాబాయిమల్లాగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, షఫీ బిఆర్ఎస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.


ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్‌ల దృశ్యం

## పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

### - వృధాగా పారుతున్న తాగునీరు - పట్టించుకోని అధికారులు, పాలకులు

**అల్లాదుర్గం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో మండల స్థాయి అధికారులు తమ విధులను ఇష్టారీతిగా నిర్వహిస్తుండటంతో ప్రజలు పరేషన్ కాక తప్పదం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాల్సి అధికారులు మెదక్, సంగారెడ్డి, హైద్రాబాద్ తదితర దూర పట్టణ ప్రాంతాల్లో ఉంటూ సమయ సారిణి పట్టించుకోకుండా విధులకు హాజరుతున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద బీటి రోడ్డు పక్కనే పైప్‌లైన్ పగిలిపోవడంతో తాగు నీరు సాగు నీటిలా ప్రవహిస్తూ వృధాగా నేలపాల వుతున్నాయి. గత నెల రోజుల క్రితం ఇదే ప్రాంతంలో పైప్‌లైన్ పగిలిపోగా మరో మారు అదే ప్రాంతంలో పైప్‌లైన్ పగిలిపోవడం చూస్తుంటే గతంలో పైప్‌లైన్ మరమ్మత్తు ఏమేరకు నాణ్యవంతంగా చేసారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి పగిలిన పైప్‌లైన్‌ను నాణ్యవంతంగా మరమ్మత్తు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి తాగునీరు వృధాగా పారుతున్న దృశ్యం

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అధికారులు

**చిలిపిచెడ్, డిసెంబరు 14 ప్రభాతవార్త :** చిలిపిచెడు మండలంలోని మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మండల అభివృద్ధి అధికారి బి ప్రవీణ్ ,మండల విద్యాధికారి విట్టల్, చండూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ తో కలిసి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను పరిశీలించడం జరిగింది. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ మరియు నీటి సౌకర్యం ,వాష్రూమ్స్ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది . అని మండల ఎన్నికల అధికారులు తెలియజేయడం జరిగింది .


పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

## మండలంలో సర్పంచ్‌లు వీరే

**చౌటకూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రెండవ విడత పంచాయితీ ఎన్నికలను పురష్కరించుకుని మండల పరిధిలోని 15 గ్రామ పంచాయితీలకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఓటర్లు తమ గ్రామ సర్పంచ్‌లను ఓట్ల ద్వారా ఎన్నుకున్నారు. పంచాయితీల వారిగా పరిశీలిస్తే కాంగ్రెస్ మద్దతుతో పోసానిపల్లి పంచాయితీకి పల్లె రేణుక (కాంగ్రెస్), ఉప్పరిగూడెంకు గొల్ల మల్లేశం (కాంగ్రెస్), సుల్తాన్‌పూర్‌లో చంటి గీతారెడ్డి (కాంగ్రెస్), తాడ్దాన్‌పల్లిలో పామోనొల్ల అంజమ్మ (కాంగ్రెస్), గంగోజిపేటలో కుఉమ్మరి నవనీత (కాంగ్రెస్), చక్రియాలలో రోళ్లపాటి అనుసూజ (కాంగ్రెస్), శివంపేటలో కొత్తగడి సంధ్యారాణి (కాంగ్రెస్), వెండికోల్‌లో గిరంగారి మల్లారెడ్డి (కాంగ్రెస్), లింగంపల్లిలో బేగరి రాజు (కాంగ్రెస్), సరాఫ్పల్లిలో నందికంటి రామచంద్రారెడ్డి (కాంగ్రెస్), వెంకటకిష్టాపూర్‌లో బోడపట్ల గణేష్ (కాంగ్రెస్), బద్రిగూడెంకు భైరు భాస్కర్ (బిఆర్ఎస్), కోర్పోలులో బచ్చుగూడెం సునీత (బిజెపి), బొమ్మారెడ్డిగూడెంలో గూడెం జైపాల్ నాయక్ (స్వతంత్ర)లు సర్పంచ్‌లుగా విజయం సాధించారు.


120 ఏండ్ల వృద్ధురాలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న దృశ్యం

# పంచాయతీ పోలింగ్ ప్రశాంతం

### -మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.37 శాతం పోలింగ్
### -2,44,776 మంది లక్షల మంది ఓటర్లకు గానూ 2,06,529 మంది ఓటర్లు ఓటింగ్
### -38,247 మంది ఓటింగ్‌కు దూరం


ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరిన ఓటర్లు


ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీల్‌ఛైర్‌పై వస్తున్న వృద్ధురాలు

**సిద్దిపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలోని రెండో విడతలో సిద్దిపేట డివిజన్ 9 మండలాల్లో, హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని బెజ్జంకి మండలంలోని 182 గ్రామ పంచాయతీలకు 10 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో 172 గ్రామ పంచాయతీలకు ఆదివారం నిర్వహించిన పంచాయతీ పోరు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించగా పల్లె పంచాయతీ పోరులో ఓటర్లు ఉదయం నుంచే ఉత్సాహంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బారులు తీరారు. మధ్యాహ్నం 1 గంట వరకు డివిజన్‌లో 84.37 శాతం పోలింగ్ జరిగింది.172 గ్రామ పంచాయతీలలో 684 మంది బరిలో నిలిచారు. 1644 వార్డులకు గానూ 273 వార్డులు ఏకగ్రీవంగా కాగా మిగిలిన 1371 వార్డు స్థానాలకు 3644 మంది బరిలో నిలిచారు.10 మండలాల్లో 244776 మంది లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 2,06,529 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.38247 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. సిద్దిపేట డివిజన్‌లోని భూం పల్లిలో 19 గ్రామాలకు గానూ 3 గ్రామాలు ఏకగ్రీవం కాగా 16 గ్రామాలకు, బెజ్జంకి మండలంలోని 24 గ్రామాలకు గానూ 1 గ్రామం ఏకగ్రీవంగా కాగా 23 గ్రామాలకు, చిన్నకోడూరు మండలంలో 28 గ్రామాలకు 1 గ్రామం ఏకగ్రీవం కాగా 27 గ్రామాలకు, దుబ్బాకలో 21 గ్రామాలకు 2 గ్రామాలు ఏకగ్రీవం కావడంతో 19 గ్రామాలకు, మిరుదొడ్డి 10, నంగునూర్‌లో 25 గ్రామాలకు 2 గ్రామాలు ఏకగ్రీవం కాగా 23 గ్రామాలకు, సిద్దిపేట అర్బన్ మండలంలో 12 గ్రామాలకు 1 గ్రామం ఏకగ్రీవం కావడంతో 11 గ్రామాలకు, నారాయణరావుపేట 11, సిద్దిపేట రూరల్ 15, తొగుట 12 గ్రామాలకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ తీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి పశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితులను సిపి ఎస్.ఎం.విజయ్‌కుమార్ ఎప్పటికప్పుడు పరిశీలించారు.

**2 గంటలకు ప్రారంభించిన కౌటింగ్ , వెంటనే ఫలితాల వెల్లడి**

డివిజన్‌లోని 10 మండలాల్లోని 172 గ్రామ పంచాయతీలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల అధికారులు కౌటింగ్‌ను ప్రారంభించారు. కౌటింగ్ ప్రారంభించగానే అభ్యర్థుల గుండెల్లో టెన్షన్ మొదలైంది. మొదట వార్డు సభ్యుల కౌటింగ్ ప్రారంభించి ఫలితాలను వెల్లడించిన అనంతరం సర్పంచ్ ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను ప్రకటించారు. ఫలితాల ప్రకటన తరా వ్వత గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచ్‌లను ఎన్నుకున్నారు.

## పుల్‌కల్ మండలంలో ఎన్నికైన సర్పంచ్‌లు వీరే

**పుల్‌కల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 19 గ్రామ పంచాయితీలకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమ గ్రామ సర్పంచ్‌లను ఓట్లతో ఎన్నుకున్నారు. మండల పరిధిలోని గొంగ్లూరు పంచాయితీలో శాగలేటి యాదగిరి (కాంగ్రెస్), గొంగ్లూరు తండాలో రమావత్ సురేందర్ (కాంగ్రెస్), ఇసోజిపేటలో లకడారం విజేందర్‌రెడ్డి (కాంగ్రెస్), హన్మానాయక్ తండాలో లకావత్ కవిత (కాంగ్రెస్), ఎస్ ఇటిక్యాలలో డాకూరి స్వప్న (కాంగ్రెస్), పోచారంలో కొనదొడ్డి శ్రీశైలం (కాంగ్రెస్), ముద్దాయిపేటలో మ్యాతరి ప్రవీణ (కాంగ్రెస్), సింగూరులో నందికంటి శ్రీనివాస్ ముదిరాజ్ (కాంగ్రెస్), బస్వాపూర్‌లో పట్లోళ్ల భూంరెడ్డి (కాంగ్రెస్), పెద్దారెడ్డిపేటలో కుమ్మరి అనసూజ (కాంగ్రెస్), మంతూరులో చాకలి కనకదుర్గ (కాంగ్రెస్), మిన్‌పూర్ తండాలో రమావత్ ఆమున (కాంగ్రెస్), లాల్‌సింగ్ నాయక్ తండాలో రమావత్ లక్ష్మీబాయి (కాంగ్రెస్), రాయిపడ్‌లో మేతరి లక్ష్మి (బిఆర్ఎస్ ), ముదిమాణిక్యంలో పడమటి రమేశ్ (బిఆర్ఎస్), కోడూరులో ఆత్మూరి మల్లేశం (బిఆర్ఎస్), మిన్‌పూర్‌లో పట్లోళ్ల లక్ష్మి (బిఆర్ఎస్), పుల్‌కల్‌లో చిరంజి లావణ్యరెడ్డి (బిఆర్ఎస్), రాయిపడ్‌లో మేతరి లక్ష్మి (బిఆర్ఎస్), లక్ష్మీసాగర్‌లో ఉప్పరి లక్ష్మణ్ (స్వతంత్ర) అభ్యర్థులు సర్పంచ్‌లుగా విజయం సాధించారు.

## జహీరాబాద్‌లో సర్పంచ్‌లు

**జహీరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలకు ఆదివారం జరిగిన 2వ విడత పంచాయితీ ఎన్నికల్లో ఓటర్లు తమ గ్రామ సర్పంచ్‌లను ఓట్ల ద్వార ఎన్నుకున్నారు. పంచాయితీల వారిగా పరిశీలిస్తే సర్పంచ్‌లుగా ఎన్నికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని అల్గోల్ పంచాయితికి శ్రీనివాస్‌రెడ్డి (బిఆర్ఎస్), బూచినెల్లిలో అలిగే సునీత (బిఆర్ఎస్), చిగాగ్‌పల్లిలో పద్మిని (కాంగ్రెస్), ఆనెకుంటలో పొగాకు నరేష్‌కుమార్ (కాంగ్రెస్), బూర్దిపాడ్‌లో గొల్ల మల్లికార్జున్ (స్వతంత్ర), దిడిగిలో జగదీశ్వర్ (కాంగ్రెస్), గోవింద్‌పూర్‌లో జి కవిత (బిఆర్ఎస్), హోతి(బి)లో దాసరి (బిఆర్ఎస్), హుగ్గెల్లిలో పట్లోళ్ల విమల (కాంగ్రెస్), కాసింపూర్‌లో బేగరి రవి (కాంగ్రెస్), కొత్తూర్(బి)లో మహాదేవి (బిఆర్ఎస్), మల్చెల్మలో ఎం కృష్ణవేణి (కాంగ్రెస్), రాయిపల్లి(డి)లో గవర్దన్‌రెడ్డి (బిఆర్ఎస్), సత్వార్‌లో ఎక్కిలి రాజు (బిఆర్ఎస్), శేఖాపూర్‌లో ఎండి చన్ముద్దీన్ (బిఆర్ఎస్), తుంకుటలో ప్రేమలత (స్వతంత్ర), హుగ్గెల్లి తండాలో జమీబాయి (బిఆర్ఎస్), లచ్చునాయక్ తండాలో ప్రేమ్‌సింగ్ (కాంగ్రెస్), మధురై తండాలో రూపులి భాయి (స్వతంత్ర), మల్చల్మ తండాలో కిషోర్


సర్పంచ్ మౌనికను సన్మానించిన దృశ్యం

## అక్కారం సర్పంచ్‌కు ఘన సన్మానం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 14 (ప్రభాతవార్త):**
గజ్వేల్ మండలం అక్కారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మౌనిక హనుమంతుతో పాటు వార్డు మెంబర్ పర్వీన్ రఫియాబేగంను గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటెత్తిన పల్లెటూర్లు

- రంగారెడ్డి జిల్లాలో 81.76 శాతం పోలింగ్
- 165 పంచాయతీలలో ముగిసిన రెండో విడత సంగ్రామం
- పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుంచే సందడి
- చలికి లెక్కచేయకుండా తరలి వచ్చిన వృద్ధులు, మహిళలు
- ఆలూరులో ఓటెయ్యటానికి వచ్చి వృద్ధుడు హఠాన్మరణం
- వీల్‌చైర్‌లు లేక పలుచోట్ల అవస్థలు
- పట్టణాల నుంచి ఓటర్లను స్పెషల్ వాహనాలలో రప్పించిన అభ్యర్థులు





కేతిరెడ్డిపల్లి, కనకమామిడి పోలింగ్ కేంద్రాల తనిఖీకి వచ్చిన కలెక్టర్

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 14, ప్రభాతవార్త :** జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఆమన్‌గల్లు, తలకొండపల్లి, కడ్తాల్, చేవేళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల్లో ఆది వారం ఎన్నికలు జరిగాయి. 178 గ్రామ పంచా యతీలలో 13 పంచాయతీలు ఏకగ్రీవం కాగా 165 సర్పంచ్ స్థానాలలోను, 1,530 వార్డు లలో 190 ఏకగ్రీవం కాగా 1,340 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. పలు చోట్ల ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొంతమంది చలిలో చంటి పిల్లలతో కలిసి పోలింగ్ కేంద్రా నికి వచ్చారు. వృద్ధులు, అనారోగ్యంతో బాధ పడుతున్న వారు కుటుంబ సభ్యుల సాయంతో వచ్చారు. దీంతో గ్రామాల్లో సందడి వాతా వరణం నెలకొంది. ఓటుహక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. ఉపాధి కోసం నగ రాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థ లాలకు వచ్చారు. ఉదయం 11 గంటల వరకు 55 శాతంకు పైగా పోలింగ్ నమోదవ్వగా.. 1గంట సమయానికి 81.76 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆమన్ గల్లు 90.21శాతం, చేవేళ్ల 74.6శాతం, కడ్తాల్ 72.05 శాతం, మొయినాబాద్ 84.19శాతం, షాబాద్ 80.77శాతం, శంకర్ పల్లి 85.97 శాతం, తలకొండపల్లి 88.38శాతం పోలింగ్ నమోదు అయింది. రెండవ విడుత పల్లె పోరుకు సబంధించి 22,7883 మంది ఓటర్లు ఉండగా 18,6306 మంది ఓటర్లు పోలింగ్ కేద్రాలకు తరలి వచ్చి తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీ సులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను అధికారులు పర్యవేక్షి ంచారు. మొయినాబాద్ మండలంలోని కనకమామిడి, కేతిరెడ్డిపల్లి గ్రామలలో పోలింగ్ బూత్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు.


ఆకుతోటపల్లిలో వీల్‌చైర్ లేకపోవడంతో కర్ర సహకారంతో ఓటు వేయడానికి వెళ్తున్న వికలాంగుడు

**వీల్‌చైర్‌లు లేక అవస్థలు**

కేతిరెడ్డిపల్లిలో వృద్ధులకు వీల్‌చైర్ ఒక్కటే ఉండ డంతో వృద్ధులు ఇబ్బందులు పడుతుండడంతో వెంటనే మరొక్కటి ఏర్పాటు చేయాలని అధి కారులను ఆదేశించారు.
దీంతో అధికారులు తక్ష ణమే మరొక్క విల్‌చైర్ ఏర్పాటు చేశారు. వృ ద్ధులను తీసుకొచ్చేందుకు ఆటోలు, కార్లు ఏర్పాటు చేశారు. రాజధానిలో ఉంటున్న ఓటర్ల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు.

**కుమార్తె పోటీ చేస్తోందని వచ్చి..**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలోని 14వ వార్డులో ఓటు వేసి బయ టకు వచ్చిన వృద్ధుడు సోలిపేట బుచ్చయ్య (70) ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్ప టికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆలూరు అనుబంధ గ్రామమైన వెంకన్నగూడ 14వ వార్డులో బుచ్చయ్య కుమార్తె రాములమ్మ వార్డు మెంబరు పోటీలో ఉంది. ఓటేసేందుకు వచ్చి బుచ్చయ్య మృతి చెందడంతో ఆ కుటుం బంలో విషాదం నెలకొంది.

### పంచాయతీ ఎన్నికల్లో
## మండల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం

**నారాయణఖేడ్, డిసెంబరు 14 ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పలు గ్రామాలలో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాలకాలంలో ఎ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన సంవత్సర కాలం లోనే అనేక మందికి కొత్త రేషన్ కార్డులు రావడం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నందుకు మండల ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క పేదవానికి అందే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పేద ప్రజల కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లను అందివ్వాలి ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పెద్ద మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు గ్రామ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు గ్రామాల పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

